కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24 డిసెంబర్ 2023 | 16 పేజీలు


# వైభవంగా ముక్కోటి



ఉత్తర ద్వారం నుండి దర్శనమిచ్చిన రాజన్న

తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు

కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

రాజన్న ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

2 లో..

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారి ఆలయంలోని కల్యాన మండపంలో ఉదయాత్పూర్వం నుండి మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ పూజలు నిర్వహించారు. ఆలయ శుద్ధి చేసిన తరువాత తెల్లవారుజామున 5గంటల 10 నిమిషాల వరకు ప్రాతఃకాల పూజలు చేశారు. శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి, పార్వతీ రాజరాజేశ్వర స్వామి పల్లకి సేవపై వైకుంఠ ద్వారం వద్దకు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఆన్‌లైన్ కొనుగోళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



16లో...

జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఆన్‌లైన్ కొనుగోలు అంశం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రతి వినియోగదారుడు అప్రమత్తతతో మెదలాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లత అన్నారు. డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ కామర్స్,డిజిటల్ వర్తక శకంలో వినియోగదారుల రక్షణ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



మారిన రాజకీయాలతో యూనియన్ బలా బలాలు

2 లో..

# మారేనా!

ONE FAMILY, ONE VISION, ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

## సింగరేణి ఎన్నికలు ‘కథాకమీషు’

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో ఈ నెల 27వ తేదీన కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు 1998వ సంవత్సరంలో మొదలయ్యాయి. అప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ సంస్థలో సుమారు 52 కార్మిక సంఘాలు ఉండేవి. అయిదు జాతీయ కార్మిక సంఘాలతోపాటు కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా కార్మిక సంఘాలు ఉండేవి.

# వైభవంగా ముక్కోటి

మొదటి పేజీ తరువాయి

హరిహరులను దర్శించుకునేందుకు వైకుంఠ ద్వారం వద్ద భక్తులు పోటెత్తారు. అనంతరం పెద్ద సేవలపై శ్రీ స్వామివార్లను ఆలయంలోపల మూడు సార్లు ఊరేగించారు. అనంతరం రాజరాజేశ్వర స్వామి ఆలయం తూర్పు ద్వారం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైకుంఠ ఏకాదశి ప్రాశస్త్యంపై అర్చకులు ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వేలాది భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. కూలైన్ల ద్వారా దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా జరిగిన ముక్కోటి ఏకాదశి వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము మధు, గణేష్, స్థానిక రాజకీయ నాయకులు, తదితరులున్నారు.



## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న అదనపు కలెక్టర్ గౌతమీ




వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ గౌతమీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మారిన రాజకీయాలతో యూనియన్ బలా బలాలు మారేనా ?

మొదటి పేజీ తరువాయి

ఇక రిజిస్టర్ యూనియన్లతోపాటు విప్లవ కార్మిక సంఘాలు ఉండేవి. ఆ సందర్భంలో అప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో నిషేధింపబడిన పీపుల్స్ వార్ గ్రూప్ అనుబంధ సింగరేణి కార్మిక సంస్థ (సికాస) లాంటి అజ్ఞాత విప్లవ సంస్థలు కూడా కార్యకలాపాలు కొనసాగేవి. చిన్న చిన్న సమస్యలకు కూడా మెరుపు సమ్మెలు జరిగేవి. ఇలాంటి సమ్మెలు మొదలయ్యాక ఆ సమ్మెలు ఎటు దారితీస్తాయి అనే సమస్యలు తలెత్తేది. ఒక్క మాటలో చెప్పాలంటే చీటికి మాటికి సమ్మెలు జరిగేవి. ప్రతి నిత్యం ఏదో సమస్య ఏ సమస్య ఎటు పోతుందో తెలియకుండా ఉండేది. ఆ పరిస్థితులలో అప్పుడు సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఉన్న ఎపివిఎన్ శర్మ మెరుపు సమ్మెలను అపడానికి సంస్థలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్మిక సంఘాలను కట్టడి చేసే సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మెరుగు పరచడానికి, కార్మికులలో క్రమశిక్షణ పెంపొందించే ఉద్దేశ్యంతో 1998వ సంవత్సరంలో సింగరేణి ఎన్నికల విధానం మొదలైంది. ఆనాడు సింగరేణి కార్మికుల సంఖ్య 96980 మంది కార్మికులున్నారు. అలాగే 1998లో సింగరేణిలో 56 అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు, 7 ఓపెన్ కాస్టు బొగ్గు గనులు ఉండేవి. గడిచిన 25 సంవత్సరాల కాలంలో 18 ఓపెన్ కాస్ట్ గనులకు విస్తరించగా, అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు మాత్రం 22కు కుదించారు. కార్మికుల సంఖ్య కూడా 96980 నుంచి 39748కి కుదింపు జరిగింది. అయితే సింగరేణిలో తొలి రెండు పర్యాయాలు ఎఐటియుసి గుర్తింపు యూనియన్గా గెలుపొందగా, ఆ తరువాత ఐఎన్టియుసి తిరిగి మరోసారి ఎఐటియుసిగా గెలుపొందింది. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ రెండు పర్యాయాలు వరుస విజయాలు సాధించింది. సింగరేణిలో ప్రస్తుతం జరిగే ఎన్నికలు ఏడవసారి జరుగుతున్నాయి. ఈ సారి జాతీయ కార్మిక సంఘాలతోపాటు టిబిజికెఎస్ విప్లవ కార్మిక సంఘాలు పోటీలో ఉన్నాయి. ఈ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతాయి. అదే రోజు రాత్రి వరకు ఓట్ల లెక్కింపు కూడా నిర్వహిస్తారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుండి దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు, సర్పంచ్‌లు గంగాధర్, నారాయణ, ఉపసర్పంచ్‌లు నారాయణ, శేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మల్లేష్, ఆనంద్‌రావు, స్వామి రెడ్డి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, యామాపూర్, వేములకుర్తి, ఇబ్రహీంపట్నం, కోమటికొండాపూర్, ఎర్దండి, వర్షకొండ గ్రామాలలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారు ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు ఆలయాల్లోస్వామి వారిని మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణచేశారు. అనంతరం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవార్లను పల్లకిల్లో ఆలయ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం భక్తులకు దర్శనార్థం స్వామి వారిని ప్రత్యేక స్థానంలో ఉంచారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. కాగా మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి స్వామి వారు ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన రథములో స్వామి వారు వీధులలో ఊరేగింపుగా బయల్దేరగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు నేమూరి లత, సున్నం నవ్యశ్రీ సత్యం, దొంతుల శ్యామల తుకారాం, నేరేళ్ల హేమలత దేవేందర్, సోమ ప్రభాకర్, సంఘం సాగర్, దాసరి పోశెట్టి, సుద్దాల దివ్యవాణి జగన్, లింగంపల్లి గంగాధర్, కల్లెడ లక్ష్మణ గంగాధర్, సహకార సంఘం చైర్మన్ బాస శ్రావణ్, దెశెట్టి మమత రాజరెడ్డి, ఆయా గ్రామాల ఆలయ కమిటి సభ్యులు, అయ్యప్ప స్వామి దీక్ష పరులు, మహిళలు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల అవకతవకలపై విచారణ జరుపాలి

### పంచాయతీ ఎదుట అర్జిదారుల ఆందోళన

### జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందచేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరుపాలని గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట పలువురు అర్జిదారులు శనివారం ఆందోళనకు దిగారు. పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించారని పలువురు గగ్గోలు పెట్టారు. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకోళ్ల అంజనేయులు ఆధ్వర్యంలో అర్జిదారులు కార్యాల యం ఎదుట భీష్మించి కూర్చున్నారు. ఇండ్లు ఉన్నవారికే ఇండ్లు కేటాయించారని డబ్బులు తీసుకొని డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించారని పలువురు ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించిన పలువురి కార్లు సైతం ఉన్నాయని ఆరోపించారు.

పంచాయతీ కార్యాలయానికి పనిపై వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌ను భయటకు వెళ్లనీయకుండా అర్జిదారులు అడ్డుకున్నారు. ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్ల విషయం తేల్చాలని డీపీఓను పట్టుపట్టారు. అనర్హులకు ఇండ్లు కేటాయించారని నెల రోజులుగా ఆందోళన చేస్తున్న అధికారులు స్పందించడంలేదని తమరైన న్యాయం చేయాలని డీపీఓను కోరారు. జరిగిన అన్యాయంపై అర్జిదారులతో ఫిర్యాదు తీసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని వారి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు అర్జిదారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సర్పన సమ్మయ్య రాజమల్లమ్మ కుమారుడు రాజు రవళి వివాహ వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా నూతన వధూవరులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు మూగ రవీందర్, ఆకోజు అశోక్ ఆశీర్వదించారు.

# క్రిస్‌మస్ దుస్తులు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలంలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పాడిఖానాలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ చేతుల మీదుగా దుస్తులను అందచేశారు. సుమారు 150 మంది క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్ర మంలో పాస్టర్ రత్నాకర్‌రావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రంలతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు తదితర క్రైస్తవులు పాల్గొన్నారు.



## కాకతీయ స్మార్ట్స్ కిడ్స్ పాఠశాలలో భాగంగా ముందస్తు క్రిస్మస్ పండుగ సంబరాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ పండుగ సంబరాలను జరుపుకున్నారు. చిన్నారులందరూ శాంటాక్లాస్, ఏంజిల్ వేషధారణలతో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రోజులలో ప్రతి విద్యార్థికి ప్రతి పండుగ విశిష్టతను తెలియజేయాలని ఉద్దేశంతోనే పాఠశాలలో కులమత భేదాలకు అతీతంగా అన్ని పండుగలను అంగరంగ వైభవంగా విద్యార్థులందికీ అర్థమయ్యే విధంగా నిర్వహించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన, డైరెక్టర్లు దశరధం శివకుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్జీ 2లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఆర్జీ 2 ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం ఎల్‌వి.సూర్య నారాయణ పాల్గొని మొదట ఏరియా జీఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి జీఎం ఆఫీస్ ఉద్యోగులతో పంచుకున్నారు. అనంతరం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టూజీఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 పిఓ మధుసూదన్, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎంలు ధనుంజయ, జి.రాజేంద్ర ప్రసాద్,



ఎర్రన్న, అధికారులు రాజాజీ, మురళీకృష్ణ, రామచంద్ర, బూక్య దేశా య్, మాధవ రావు, షరీఫ్ మహమ్మద్, అనిల్‌కుమార్, వేణుగోపాల్, వంశీధర్, సురేందర్, ఓం కారి బాబు తదితరులున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం వేకువజామున నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజ కార్యక్రమాలను వేద పండితులు జగన్నాథ ఆచార్యులు, మధుసూదనా చార్యులు స్వామివారికి తులసి దళాలతో కొలిచి హారతి ఇచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉప వాసం ఉండి విష్ణువును పూజించిన వారికి అత్యున్నత ఆధ్యాత్మిక ఫలితాలు లభిస్తాయని శాసించబడిందని తెలిపారు. కాగా భక్తుల గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఐత్రాజ్‌పల్లి గ్రామంలోని రామాలయం దేవాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకాదశి పర్వదిన సందర్భంగా నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ, ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటి డిప్లమా విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న డిప్లమా విద్యార్థులు బాలుర, బాలికలు శుక్రవారం, శనివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉమ్మడి జిల్లాలో రెండవ స్థానంలో గెలిచి, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఫిబ్రవరి నెల 2, 3 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తెలుపుతూ, విద్యార్థులను అభినందించారు. అనంతరం డిస్టిక్ లెవల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ నిర్వహాకులచే ట్రోఫీలు, బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, చొప్పరి వంశీ, షఫీ, వెంకటేష్ తదితరులున్నారు.

## సొంత ఖర్చులతో మొరం పోయించిన బిరుదు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రజల సౌకర్యార్థం ప్రజలకు ఇబ్బంది కలగకుండా తన సొంత ఖర్చులతో పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలోని సాయి బాబా గుడి దగ్గర సాధన డిగ్రీ కాలేజీ ముందు నుంచి వెళ్లే మార్గంలో సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా రాధాకృష్ణ 25 ట్రాక్టర్లతో మట్టి పోయించి మున్సిపల్ సిబ్బందిచే రోడ్డు పనులను చేయించారు. ఈ సందర్భంగా నాలుగో వార్డు ప్రజలు వైస్ చైర్ పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తికి చేరుకున్న అయోధ్య రామ మందిరం పూజిత అక్షింతలు

చందుర్తి, ప్రభాతవార్త.

శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వారి ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రానికి రామ మందిరం స్వర్ణ పూజిత అక్షింతలు శనివారం చేరాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలతో చందుర్తి తెలంగాణ తల్లి విగ్రహం బస్ స్టాఫ్ నుంచి హనుమాన్ దేవాలయం వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంల ట్రస్ట్ మండల శాఖ ప్రముఖ్ లక్కర్స్ శశి కుమార్ మాట్లాడుతూ ఈ అక్షింతలు చందుర్తి మండలంలోని అన్ని గ్రామాలకు మండల శాఖ ద్వారా పంపిణీ చేసి వారి ద్వారా జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి ఇంటికి, ప్రతి గడపకు చేరుతాయని అన్నారు. జనవరి 22న రాముని యొక్క ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లోని ఉదయం 11గంటలకు భజన కార్యక్రమాలు సాయంత్రం 6గంటలకు ఒక్కొక్క ఇంటికి 5 దీపాలు వెలిగించి రామనామ పారాయణం జపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, చిర్రం తిరుపతి, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, మెంగాని వికాస్, వెంకటేష్, రాము, మేడిశెట్టి రాజు, మర్రి మల్లేశం, మర్రి లక్ష్మణ్, నిశంత్, విజయ్, భాస్కర్, శ్రీహరి, తిరుపతి, గణేష్, సుధాకర్, సతీష్, విజేందర్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## గూడూరు లో దొంగల భీభత్సం..

కమలాపూర్, ప్రభాత వార్త:



ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడి నగదును దొంగలించిన సంఘటన కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... గూడూరు గ్రామంలో ముదిరాజ్ కులానికి చెందిన గుండ సారమ్మ కూలీ పనికి వెళ్ళగా మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో దొంగలు ఇంటిలోకి చొరబడి 5 తులాల నగదు, నాలుగు తులాల బంగారం దొంగలించారు. కూలీ పనికి వెళ్ళి సాయంత్రం ఇంటికి వచ్చిన సారమ్మ ఇంటి తలుపులు తీసి చూడగా ఇంటిలో కారం పొడి వెదజల్లి ఉండడం చూసి ఏమైందని ఆశ్చర్యపోయింది. తను దాచుకున్నటువంటి డబ్బులు, సొమ్మును ఉన్న పెట్టే పగలగొట్టి అందులో ఉన్న 5000 నగదు, నాలుగు తులాల బంగారం పోయినట్లు సారమ్మ తెలిపింది. తనకు న్యాయం చేయాలంటూ సారమ్మ రోదిస్తుండగా స్థానికులు 100కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అన్నను హతమార్చిన తమ్ముడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన దాస సురేష్ అనే వ్యక్తిని అతని తమ్ముడు దాస నరేష్ ఆస్తి విషయంలో హత మార్చాడు. ఈ నెల 18న ఉదయం 7.30గంటల ప్రాంతంలో సురేష్‌ను నరేష్ తలపై రోకలి బండతో కొట్టాడు. దీంతో అతన్ని కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికకి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తుండగా, శనివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని చిన్న తమ్ముడు దాస హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల మల్లయ్య లతల కుమారుడు విద్యాధర్ వర్మ శ్రీలేఖ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి గ్రామంలో జరిగాయి. ఈ వేడుకల్లో ముత్తారం మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నాయకులు బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, అల్లం లక్ష్మిరాజం, తీర్థాల స్వామి, బగ్గని శ్రీనివాస్, సత్రం సమ్మయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించి, ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామి భక్తులకు దర్శనమివ్వగా, పెద్ద సంఖ్యలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తులకు ఆలయాలకు వచ్చి స్వామివారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు బీర్నంది నరసింహాచారి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారం ద్వారా శ్రీమహావిష్ణువు సేవించుకుంటే సకల పాపాలు తొలిగి మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామివారి పల్లకిసేవను పుర వీధుల గుండా ఊరేగించగా పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహరతులతో ఘన స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు నేమూరి భూమయ్య, శ్రీరాముల అమరేందర్, దశరథం, సాయికృష్ణ, గణేష్, వెంకటి, నర్సయ్య, సత్యనారాయణ, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ : మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు జన్మనాచార్యులు, రఘునాథ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చనలు చేసి స్వామివారికి ఉత్తర ద్వారా దర్శన భాగ్యం కల్పించారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ అశ్విని జాదవ్ పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల లావణ్యవేణు, ఎంపీటీసీ కొమ్ముల రాధ ఆదిరెడ్డి, నాయకులు ఉత్కం రాధసాయిగౌడ్, నారాయణరెడ్డి, నారాయణగౌడ్, మల్లారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## జగన్నాథ్‌పూర్ అభివృద్ధికి కృషి చేస్తా

-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో జీవన్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మూడు గంటల పాటూ గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాగునీరు అందించేందుకు చెరువు మరమ్మత్తులు చేయాలని, ఎత్తిపోతల పథకం పునరుద్దరించాలన్నారు. బైక్‌పై వెళ్లి పెద్ద వాగు, ఎత్తిపోతలను పరిశీలించి, చందామామ కుంట నింపేదుకు చర్యలు తీసుకోవాలని, చెక్ డ్యాం నిర్మాణం చేసేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. చెక్‌డ్యాంలు నిర్మిస్తేనే నీరు నిలిచి స్థానిక అవసరాలు తీరుతాయని, చందమామకుంటను నింపాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ట్రైబల్ వెల్ఫేర్ నుండి రైతులకు రాయితీపై మోటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఆదివాసీల గ్రామాల్లో నూరు శాతం ఇళ్ల నిర్మాణం చేపడుతామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆదివాసులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందన

కోరుట్ల, ప్రభాతవార్త

అండర్-14ఎస్‌జీఎఫ్ స్టేట్ లెవల్ సెలక్షన్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఆసిఫాబాద్‌లో జరిగిన అండర్ -14ఖోఖో టోర్నమెంట్‌లో పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాలకు చెందిన కొరవేణి విఘ్నేష్ పార్టిస్పేషన్ సర్టిఫికేట్ పొందారు. కాగా ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్ రాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు అభినందించారు.



## ఖోఖోలో ప్రతిభ చూపిన అంబారిపేట్ విద్యార్థినీ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలలోని అంబారిపేట్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ యెంజాల కీర్తన ఇటీవల ఆసిఫాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14బాలికల ఖోఖో విభాగంలో ప్రతిభ చూపింది. ఖోఖోలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ కీర్తనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, పీఈటీ వాసాల రాజు, సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ గంగరాజం, విద్యాకమిటీ చైర్మెన్ ధాత్రిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## మహిళా రైతులతో పొలంలో నాటేసిన ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సుద్దాల గ్రామంలో, మున్సిపల్ పరిధిలోని మహిళా రైతులు, విద్యార్థులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వరి పొలంలో నాటు వేసి కేక్ కట్ చేసి రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొని, అన్నదాతలందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాసేపు ట్రాక్టర్‌తో వరి పొలంను దున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, విద్యార్థులు, మహిళలు తదితరులున్నారు.



# కోరుట్ల వార్త



## అక్రమ నిర్మాణం తొలగింపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 33వ వార్డులో రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం చేయుచున్నారని ఆ వారన్డు ప్రజల అదనపు కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదుపై మున్సిపల్ సిబ్బంది మోఖా పరిశీలించి రోడ్డుపై నిర్మించిన బెస్‌మెంట్‌ను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, టీపీఓ ప్రవీణ్‌కుమార్, టీపీఎస్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, నాయకులు కృష్ణారావు సూచనల మేరకు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బహుబాషా కోవిధుడు, అపర చాణుక్యుడు, ఆర్థిక సంస్కరణలకు భీజం వేసి మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏఎ. నయీం, నర్సయ్య, వెంకట్, రంజిత్, రాజేష్, భూమయ్య, లక్ష్మీనారాయణ, దశరథం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్న వారికి చక్కని అవకాశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి లోక్ అదాలత్ సందర్భంగా తక్కువ జరిమానాతో కేసును క్లోజ్ చేసుకునే చక్కని అవకాశం వచ్చిందని ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 23 నుంచి 30 వరకు రామగుండం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వివరాలు ఇవ్వాలని, గోదావరిఖని సెకండ్ క్లాస్ కోర్టులో న్యాయ స్థానం విధించిన జరిమానాను చెల్లించి కేసును తొలగించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆల్ఫోర్స్‌లో మ్యాథమెటిక్స్ డే,క్రిస్మస్ కార్నివల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





విద్యార్థులకు గణిత శాస్త్రంలో విషయాలను సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం చాలా ఉందని,గణితశాస్త్రను విద్యార్థి తెలుసుకోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.నరేంధర్‌రెడ్డి స్థానిక శివవీధి,కృష్ణనగర్‌లో ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గణిత శాస్త్ర దినోత్సవం,క్రిస్మస్ కార్నివాళ్లను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు శ్రీ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రచురణ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రంలోని విశాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించి,అందులో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించాలని సమాజంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.పండుగ ద్వారా సంతోషం ,ఇతర భావాన్ని పెంపొం దించడం జరుగుతుందని యేసుక్రీస్తు శాంతికి చిహ్నా మని సుఖసం తోషాలకు నిలయమని వారు మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమ ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని వారు చెప్పారు. అంతకుముందు వారు శాంతా క్లాస్‌తో పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలు పాటించడం చాలా పరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టినటువంటి సామూహిక ప్రార్థన లోక సంరక్షణకు చాలా ఉపయోగపడుతుందని చెప్పారు.కార్యక్రమంలో యేసుక్రీస్తు జన్మ వృత్తాంతం,వారు ఆనందించే గేయాలు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల బృందం ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మెడికల్ కిట్ల పంపిణీ

**టిఆర్‌టిఎఫ్ అండ్ ఎంఎస్ బడి వారిచే పంపిణీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ చికిత్సకు కావాల్సిన పరికరాలను,మందులను పంపిణీ చేసిన ఎంఎస్ బడి,టిఆర్టీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులను జగిత్యాల మున్సిపల్ సంఘం సభ్యులను జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ అభినందించారు. జగిత్యాల మండల వనరుల కేంద్రం జగిత్యాలలో టిఆర్టీఎఫ్ ఎంఎస్ బడి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి గాయత్రి కో కలిసి పాల్గొన్నారు.1000 పాఠశాలలకు మెడికల్ కిట్ల పంపిణీలో భాగంగా ఎమ్ఎస్‌బడి.కామ్ టిఆర్టీఎఫ్ వారి సహకారంతో జగిత్యాల అర్బన్ మండలంలోని 20 ప్రభుత్వ పాఠశాలలను మెడికల్ కిట్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం పట్ల మండలంలోని ప్రధానోపాధ్యాయులు టిఆర్టీఎఫ్ సంఘాన్ని ఎమ్మెస్ బడి డాట్ కం సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్,అర్బన్ మండల శాఖ అధ్యక్షులు ఎం.కరుణాకర్‌రావు,మండల శాఖ ప్రధాన కార్యదర్శి భోగ శేఖర్,సంఘ నాయకులు నర్సయ్య, రఘుపతి,చిట్టిబాబు,సమియుద్దీన్,సరంజామా తిరుపతి,హబీబుద్దిన్,శ్రీదేవి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని జ్యోతిహైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 7వ తరగతి విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని తాటిపల్లి గ్రామంలో గల రైతులను,వారి యొక్క పంట పొలాలను సందర్శించారు.అదే విధంగా రైతు ఎదుర్కొనే సమస్యలు,పంట చేసే విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక,గ్రామీణ శ్రేయస్సుకు గణనీయమైన సహకారి రైతులు,సమాజానికి చేసిన కృషికి బాధ్యత వహించే రైతులందరినీ గౌరవించడం,ప్రశంసించడం కోసం,ప్రతి సంవత్సరం డిసెంబర్ 23వ జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు.దేశానికి రైతులు చేస్తున్న సేవా,వారి అవసరాలు,ఎదుర్కొంటున్న సవాళ్లు,సమస్యలపై చర్చించేందుకు రైతులను ప్రత్యక్షంగా కలిశారు.పలువురు రైతులు మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు నిరంతరం శ్రమించే వారు రైతులనీ అని అన్నారు.వారి పంట పండించే విధానాన్ని,చీడపీడల నివారణ కోసం వాడే ఎరువుల గురించి,పంట దిగుబడి వచ్చాక వాటిని అమ్మే విధానాన్ని చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రైస్తవ పెద్దలకు క్రిస్‌మస్ కానుకలను పంపిణీ చేసిన జడ్‌పిటిసి, తహశీల్దార్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం తహశీల్ధార్ కార్యాలయంలో క్రైస్తవ మత పెద్దలకు క్రిస్‌మస్ పండుగ సందర్భంగా దుస్తులను తహశీల్ధార్ కె.యాకన్న, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద క్రైస్తవులకు ప్రభుత్వం అందించే 150 మందికి నూతన దుస్తులను క్రైస్తవ మత పెద్దలకు బ్యాగ్స్ అందించామని, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ముందస్తుగా క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ మతానికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా గీతా జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం శ్రీ కృష్ణ భగవాన్‌కు అష్టోత్తర పూజ జరిపారు. సత్సంగ సభ్యులు భక్తులు సామూహిక శ్రీ భగవద్గీత,శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ప్రముఖ వ్యాపార వేత్తలు రాగి శ్రీరాములు,శరత్‌కుమార్‌లు తయారు చేయించిన శ్రీమద్ భగవద్గీత డిజిటల్ క్యాలెండర్,ప్రముఖ జ్యోతిష్య,వాస్తు,పౌరాణిక,వేదపండితులు శ్రీనంబి వేణుగోపాలచార్య కౌశిక ఆవిష్కరించారు.వారి మంగళ శాసనాలు అందించారు.గాయత్రిపరివార్ జగిత్యాల వారిచే ఏక కుండాత్మక హోమం,పూర్ణాహుతి,అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గీతాభవన్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,కోటగిరి చంద్రశేఖర్,జిడిగే రాము,తవుటు రామచంద్రం,గుడికందుల వెంకన్న, ఎన్నాకుల ప్రభాకర్,కొత్త ప్రతాప్, రాజమణి,జమున,ప్రేమ, అనిత, గాయత్రి పరివార్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలంలోని జాబితాలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే,జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గ్రామంలోని పంట పొలాలను సందర్శించి రకరకాల పంటలను వరి నాట్లు వేసే విధానాన్ని తెలుసుకోవడానికి వెళ్లి ఉపాధ్యాయులు ద్వారా వివిధ పంటల గురించి వరి నాట్లు గురించి తెలుసుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి,ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, గణేష్‌లు పాల్గొన్నారు.

## ఎంపీటీవో కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

శాంతి,జాలి,దయ,కరుణ,సహనానికి మారుపేరు అయిన జీసస్ క్రైస్ట్ జన్మించిన రోజును క్రిస్టమస్‌గా ప్రపంచం మొత్తం అత్యంత వైభవంగా జరుపుకుంటారని అని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాథ స్వామి ఆలయంలో, శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో, త్రిశక్తి ఆలయంలో, ఓంకారేశ్వర స్వామి ఆలయంలో, కోదండ రామాలయంలో, అభయహస్త హనుమాన్ దేవాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయంలో, మార్కండేయ స్వామి ఆలయంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామి వారిని వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు-సరోజన దంపతులు పలు దేవాలయాల్లో వైకుంఠ ద్వారం నుండి దర్శనం చేసుకున్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వైకుంఠ ద్వారం ద్వారా పలు దేవాలయాల్లో దర్శనాలు చేసుకున్నారు. కాగా భక్తుల తాకిడితో దేవాలయాల్లో జాతర వాతావరణం ఏర్పడింది. పిల్లలు, పెద్దలు, యువకులు ఇలా అందరూ వేకువ జామునే స్నానమాచారించి దేవాలయాలకు పోటేత్తారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రైతు దినోత్సవంను పురష్కరించుకుని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పలువురు రైతులను శాలువలతో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు కట్కం గంగారెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని ఎంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం రైతు తన రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి ఆరోగ్యంను ఇస్తున్నాడాని కానీ నేడు అదే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అలమటిస్తున్నాడాని రైతుకు సరైన న్యాయం జరిగినప్పుడే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు సింగని లక్ష్మణ్, ఉదయగిరి నరేష్, తేలు సురేష్, గోరు లక్ష్మణ్, షేర్ రాజు, పెంట ప్రణయ్, శ్రీవర్ధన్, తాండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న మహిళ

కమలాపూర్, ప్రభాత వార్త:



గ్రామ సర్పంచ్ అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని ఓ మహిళ మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కమలాపూర్ మండలంలో జరిగింది. వివరాల ప్రకారం... కమలాపూర్ మండలం అంబాల గ్రామ సర్పంచ్ శ్రీరాముల లింగమూర్తి అదే గ్రామానికి చెందిన గుర్రం సరళ అనే మహిళ దగ్గర నాలుగ లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని తిరిగి ఇవ్వమని అడిగితే మహిళ పట్ల అసభ్య పదజాలంతో దూషిండంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. మా కుటుంబ న్యాయం చేయాలని మీడియా ముందు వాపోయారు.

## ఉపాధి వేటలో ఆగిన ఊపిరి

### -గల్ఫ్‌లో గుండెపోటుతో యువకుడి మృతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పుట్టి పెరిగిన ఊర్లో ఉపాధి దొరకపోవడంతో రూ.లక్షలు అప్పులు చేసి ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లిన ఐదు నెలల్లోనే ఆ యువకుడు గుండెపోటుతో చనిపోవడంతో ఆయన కుటుంబంలో విషాదం నింపింది.వివరాల్లోకి వెళ్తే జగిత్యాల పట్టణం ఉస్మాన్ పురకు చెందిన సయ్యద్ రఫిఉద్దీన్ (కమాల్) 45 ప్రైవేట్ జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.కుటుంబ ఖర్చులు పెరిగిపోవడంతో గల్ఫ్ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.అందుకు సరిపడా డబ్బులు లేకపోవడంతో అప్పులు చేసి ఐదు నెలల క్రితం సౌదీ అరేబియాలోని జిద్దాకు అజద్ విసాపై వెళ్లాడు.అక్కడ అఖామ,ఇన్సూరెన్స్,చేసుకోవడానికి మరో లక్ష ఖర్చు చేశారు.మంది పనికి దొరకకపోవడంతో ఓ హోటల్‌లో పనికి చేరాడు.ఈ నేపథ్యంలో పనిచేసే ప్రాంతంలో గురువారం గుండెపోటుతో కింద పడిపోయాడు.అక్కడే పని చేస్తున్న తోటి ఉద్యోగులు వెంటనే రఫిఉద్దీన్‌ను హాస్పిటల్‌కు తరలించారు.టెస్టులు చేసి డాక్టర్లు వెంటనే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని చెప్పారు.దీంతో అక్కడ ఉన్న వారు రఫీఉద్దిన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యుల కోరిక మేరకు జిద్దాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో హార్ట్ సర్జరీ చేశారు.సర్జరీ పూర్తయ్యాక అంతలోనే మరోమారు హార్ట్ స్ట్రోక్ రావడంతో రఫీఉద్దిన్ చనిపోయాడు.సర్జరీ సక్సెస్ అయ్యిందని చెప్పిన రెండు గంటల్లోనే రఫిఉద్దీన్ చనిపోయాడని వార్త రావడంతో మృతుడి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.మృతుడికి భార్య,ఓ కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.కాగా గుండెపోటుతో సౌదీలో చనిపోయిన రఫిఉద్దీన్ అంతక్రియలు జిద్దాలోని స్మశాన వాటికలో శనివారం రాత్రి నిర్వహించారు.మృతుడు రఫిఉద్దీన్‌కు అప్పులు ఉన్నాయని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి వేములవాడ మండలం రుద్రవరం ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన వంకాయల లక్ష్మిరాజంను ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు వనిత, ఉపాధ్యాయులు కర్ర శ్రీధర్, సుజాత, రాజు, వికృతి లక్ష్మినారాయణ, వంగ తిరుపతి తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## 6వ వార్డులో ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కోరుట్ల

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని 6వ వార్డులో శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు కాలనీలలో పర్యటించి గల్లి గల్లి తిరుగుతూ ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాగా ఎమ్మెల్యే తన దృష్టికి వచ్చిన డ్రైనేజీ సమస్యలను పరిశీలించి కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు చూపించి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. అలాగే ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారిస్తానని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కిషోర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామంలో గుమ్మల ఎర్రన్న (70), ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, తోట వెంకన్న(70)లు శనివారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శనివారం ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం 30వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిటిసి భూమి రాజేంధర్, వార్డు సభ్యులు, మనశ్విని, గంగాధ్యార్, తిరుపతి, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో మైనర్ బాలుడు అదృశ్యం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల పానీపూరి బండి వద్ద పనిచేస్తున్న రాజస్థాన్ రాష్ట్రం చిత్తూడ్‌ఘడ్ జిల్లా దొంగ్లా మండలం బన్స గ్రామానికి చెందిన (14) మైనర్ బాలుడు తప్పిపోయినట్లు మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. బాలుడికి సంబంధించిన ఆచూకీ తెలిపిన వారు మల్యాల పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వరుడు ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఈ విషయంలో సమాచారం తెలిసిన వ్యక్తులు ఎవరైనా మల్యాల ఎస్ఐ నెంబర్ 8712656830 లేదా సిఐ నంబర్ 8712656818 కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## శుభోదయ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ మేరకు విద్యార్థులు లార్డ్ జీసస్ శాంతా క్లోజ వేషాధారణ వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ రోజున క్రిస్టియన్స్ అందరూ పేద కుటుంబాలకు దుస్తులు పంచడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ రోజున చెడును పారద్రోలి వెలుతురు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి పద్మశ్రీ, వాణి, సరిత, కీర్తన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఎత్తిపోతలు పునరుద్ధరించి సాగునీరు అందిస్తాం

**-రేకులపల్లి,కమ్మునూరు ఎత్తిపోతలను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**
**-రైతులు అధికారులతో ఎత్తిపోతల పథకాలపై సమీక్ష**
**-గంగమ్మ ఆలయ ప్రహారికి నిధులు కేటాయించాలని గంగపుత్రులు వినతి**
**-నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ హామీ**

సారంగాపూర్,ప్రభాతవార్త :



బీర్‌పూర్ మండలం రేకుపల్లి,కమ్మునూర్ ఎత్తిపోతలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి రైతులు,అధికారులతో కలిసి పరిశీలించారు.నీటి పంపు మోటార్లను పరిశీలించి, మోటార్ల సామర్థ్యంతో ఎంత మేరకు నీరు సరఫరా చేయవచ్చు ఎంత విద్యుత్ వినియోగం అవసరమవుతుంది వంటి అంశాలు చర్చించారు. గంగమ్మ ఆలయానికి ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించారు.రూ.3 లక్షల వరకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సూచనలకు అనుగుణంగా గోదావరిపై బ్యారేజి నిర్మాణంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులతో సమీక్ష కోరారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడారు.పంట చేలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు.రోల్లవాగు తెగిపోయి,అరగుండాల ప్రాజెక్టు తెగిపోవడంతో రైతులు మూడు పంటలు కోల్పోయారన్నారు.ఎత్తిపోతల పథకాలు పునరుద్ధరించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని అన్నారు. పైప్ లైన్ మరమత్తులు చేపట్టి నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేం దుకు అంచనాలు రూపొందించాలని అన్నారు. ఎత్తిపోతల పథకాలు ప్రారంభించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించగా 25న రేకులపల్లి,28న కమ్మునూరు,30న మంగెల ఎత్తిపోతల పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు.జీవన్‌రెడ్డి వివరించారు. రంగసాగర్, చిత్రవేని గూడెం,ఎత్తిపోతలు అంచనాలు రూపొందించి,ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. రోళ్లవాగుకు ప్రత్యామ్నాయంగా అటవి భూమి కేటాయింపు ప్రతిపాదనలు ఆమోదం కోసం జిల్లా కలెక్టర్ చొరవ చూపాలన్నారు.0.25 టిఎంసి నిల్వ చేసేందుకు కలెక్టర్‌కు నీటి పారుదల శాఖ అధికారులు నివేదించాలని సూచించారు. రోళ్లవాగుకు శెట్టర్స్ బిగింపుతో,0.25 టిఎంసి నిల్వకు అటవి శాఖ అధికారులు అభ్యంతరం లేదని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగా అవసరం అయిన చోట బ్యారేజ్ నిర్మిస్తే నీటి నిల్వతో భూగర్భ జలం పెరుగుతుందని అన్నారు.కొల్వాయి,రేకులపల్లి మద్య బ్యారేజ్ నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.బీర్‌పూర్ అన్ని గ్రామాలు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.అధికారులు స్థల పరిశీలన చేసి,నివేదికలు సమర్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులను కోరారు.జనవరి వరకు బ్యారేజి నిర్మాణం కోసం గోదావరిని పరిశీలించి అంచనాలు రూపొందించాలని సూచించారు. బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని జీవన్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి మసర్థి రమేష్,పాత రమేష్, జితేంధర్, సుభాష్‌యాదవ్,లక్ష్మణ్‌రావు,నవీన్‌రావు,రంగు లక్ష్మణ్,భూమారావు,,మొండయ్య,అఖిల్,రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఉత్సవాలు

**-క్షేత్రానికి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు**
**-నృసింహాలయంలో భక్తుల సందడి**

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్ని వైభవంగా నిర్వహించారు.ఉత్సవాల కోసం గత వారం రోజుల నుండి భక్తుల సౌకర్యం కోసం దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు.వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో ప్రాత:కాలం 2.30 గంటలకు శ్రీయోగ ఉగ్ర నరసింహ,శ్రీ వెంకటేశ్వర స్వాముల మూల విరాట్‌లకు అర్చకులు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం దేవాలయం ప్రాంగణంలో వైకుంఠ ద్వారానికి ఎదురుగా ఏర్పాటు చేసిన పుష్ప వేదికపై ముువ్వురు స్వామివార్లను ఆసీనులను చేశారు.అర్చకులు వేదపండితులు స్వామివార్లను ప్రత్యేక పూజలు సహస్ర నామార్చనలు,సప్త హారతుల సమర్పణ, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ప్రాత:కాలం 5 గంటలకు మంగళ వాయిద్యాలతో ధర్మపురి పీఠాధిపతి శ్రీ సచ్చినానంద సర్వసతి మహా స్వామి వైకుంఠ దర్శన పూజ నిర్వహించి,వైకుంఠ దామాన్ని తెరిచారు. అంతకుముందే స్వామి వారి దర్శనం కోసం వేలాదిమంది భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు.వైకుంఠద్వారం తెరవగానే భక్తులు వైకుంఠద్వారం ద్వారా వెళ్తూ,స్వామివారి దర్శనం చేసుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది.భక్తుల దర్శనాంతరం స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పురవీథుల్లో ఊరేగింపు నిర్వహించి ఇసుక స్తంభం వద్ద వేదికపై ఆసీనులను చేశారు.తిరిగి స్వామివార్లను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకెళ్లారు. స్వామివారి చిత్రపటంతో భక్తులు ముద్రించిన క్యాలెండర్లను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.అంతకుముందు లక్ష్మణ్‌కుమార్, వివేక్,జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శేషప్ప కళావేదికపై సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది.ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో ధర్మపురి కోర్టు జడ్జి శ్యాంప్రసాద్,స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,దేవస్థానం ఈవో శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

రుదర్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలంలోని లక్ష్మీ నరసిహ స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలో లక్ష్మీ నరసిహ స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పించడంతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బందిలతో పాటు భక్తులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 29, ప్రభాతవార్త ః





ప్రభుత్వ విప్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, అదనపు కలెక్టర్‌లు పి గౌతమి, ఎన్ ఖీమ్యానాయక్, జడ్పీటిసీలు, ఎంపిపీలు, జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాద్యతలు చేపట్టిన గౌతమికి జడ్పీ చైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఫీల్డ్ ట్రిప్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



జాతీయ రైతు దినోత్సవాని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలల అధ్వర్యంలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి విద్యార్థులను పంట పోలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలలో అంశాలను తెలుసుకోవాలని ఫీల్డ్ ట్రిప్ జరుగుతుందని అన్నారు. పంటలు అవి పెంచే విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో గుడేటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అంజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బద్దం రాము, కోశాధికారిగా ఏలేటి రవి, కార్యదర్శి నరసింహారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళుతాం..



ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు పని చేయాలి

వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు

100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

జడ్పీ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**
క్షేత్ర స్థాయి సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల అకాంక్షలకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఐడిఓసి కాన్పరెన్స్ హాల్‌లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అద్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రామీణాబివృద్ధి, విద్యా, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, పంచాయితీ రాజ్, మిషన్ భగిరథ, సెస్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విబాగాలు, ఇరిగేషన్ తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ ప్రగతి నివేదికను సభ్యుల ముందు ఉంచారు. సభ్యులు పలు అంశాలను లెవనెత్తగా వాటికి అధికారులు వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత తొలిసారి ఆది శ్రీనివాస్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పని చేయాలని కోరారు. దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిగా జిల్లాలోని ఏ ఏ ప్రాంతాల్లో సమస్యలు ఉన్నాయో తనకు తెలుసునన్నారు గతంలో తాను చందుర్తి జడ్పీటిసీ సభ్యుడిగా పని చేసిన సమయంలో అనేక క్షేత్రస్థాయి సమస్యలు అప్పటి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేశానని గుర్తు చేశారు. జడ్పీటిసీలు, ఎంపిపీలు తమ ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశాన్ని వేదికగా ఉపయోగించుకొని మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలు సమస్యల పరిష్కారం పొందాలన్నారు. ముఖ్య సమస్యలుంటే సర్వ సభ్య సమావేశం పెట్టే వరకు వేచి చూడకుండ తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆద తెలిపారు. పల్లెలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాదాన్యతనిస్తుందని, స్నేహపూర్వక వాతవరణంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి అంకిత బావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కొలువుతీరిన వారం రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షల వరకు పెంపు చేశామని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లలాగా ప్రభుత్వం బావిస్తున్నందున ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రబావవంతంగా అమలయ్యేలా జిల్లా అధికారులు కృషి చేయలన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ మండలాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపిపీలు, జడ్పీటిసీలతో సహ స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులు తప్పని సరిగా సమాచారం అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై ఆలసత్వం లేకుండ వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ద వేణు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, తంగళపల్లి, గంబీరావుపేట, బోయినపల్లి, వేములవాడ రూరల్, చందుర్తి, వేములవాడ అర్బన్ జడ్పీటిసీలు నరసయ్య, కళావతి, చీటి లక్ష్మన్ రావు, పూర్మాణి మంజుల లింగారెడ్డి, కొమరిశెట్టి విజయ లక్ష్మన్, కత్తెరపాక ఉమ కొండయ్య, వాణి, కుమార్, మ్యాకల రవి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, అహ్మద్, ఎంపిపీలు జనగామ శరత్‌రావు, చంద్రయ్య గౌడ్, పిల్లి రేణుక కిషన్, పడిగెల మానస రాజు, కరుణ, భూాల సంతోష్ బండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల ప్రజలకు కెటిఆర్ క్షమాపణ చెప్పాలి

అనాలోచితమైన చర్యలతో ఆస్తి, ప్రాణ నష్టం

ఎగువమానేరు పరిధిలో 14 వేల ఎకరాల సాగుకు నీరు

సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**
ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఆనాడు విలీన గ్రామాలను మున్సిపాలిటీలో బలవంతంగా కలిపిన ఎమ్మెల్యే కెటిఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడు విలీన గ్రామాల ప్రజల ఆందోళనను పట్టించుకోకుండ హైకోర్టు స్టే ఇచ్చిన వినకుండ సుప్రీంకోర్టు వరకు వెళ్ళి మున్సిపాలిటీలో కలిపారని విమర్శించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కేవలం రియల్ వ్యాపారిగా కెటిఆర్ మారి గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీలో విలీనం చేశారని ద్వజమెత్తారు. ఎన్నికల్లో తాను గ్రామ పంచాయితీలుగా మార్చుతానని హామీ ఇవ్వడంతో కెటిఆర్ వచ్చి రాజకీయ లబ్ది కోసం గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు మార్చుతానని ప్రకటించారని తెలిపారు. ఎమ్మెల్యే కెటిఆర్ అనాలోచితమైన చర్యలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని చనిపోయిన వారి ప్రాణాలు తెచ్చి ఇస్తాడా అని ప్రశ్నించారు. తాను ఓటమి పాలైనప్పటికి తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని విలీన గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తప్పకుండ గ్రామ పంచాయితీలుగా మార్చుతానని తెలిపారు. గ్రామాలను మున్సిపాలిటీలో కలుపడంతో పనికి ఆహర పథకం కూడ వర్తించక చాల నష్టం జరిగిందన్నారు. సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ చీరల పేరుతో ఆసాములను, వ్యాపారులను కెటిఆర్ బ్లాక్‌మెయిల్ చేసి ఓట్లు దండుకున్నాడని ఆరోపించారు. కెటిఆర్ మంత్రిగా కొనసాగిన కాలంలో మల్కపేట రిజర్వాయర్ పనుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ఎగువమానేరు ఆయకట్టు తగ్గిపోయిందన్నారు. కెటిఆర్ 10,11,12 ప్యాకేజీ పనుల పట్ల అధికంగా శ్రద్ద చూపారని మల్కపేట రిజర్వాయర్, ఎగువమానేరు పట్ల నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. తాను ఎన్నికల్లో ఓడినప్పటికి ఈ ప్రాంతంపై ఉన్న ప్రేమతో 0.5 టిఎంసి నీటితో ఎగువమానేరు నింపి ప్రాజెక్ట్ పరిధిలో 14 వేల ఎకరాలకు సాగు నీరందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నర్సయ్య, సూర దేవరాజ్, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, ఆకునూరి బాల్‌రాజు, జిల్లా మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు కాముని వనిత, పట్టణ అద్యక్షురాలు వెల్ముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**
కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం అంతా బెలూన్‌లు, క్రిస్మస్ ట్రీలతో అందంగా అలంకరించారు. చిన్నారుల శాంతాక్లాజ్, ఏంజెల్స్ వేషధారణ అందరిని అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి, జీసస్ యొక్క జీవిత చరిత్రను అందరికి వివరించారు. అనంతరం చిన్నారులందరూ క్రిస్మస్ పాటలకు నృత్యాలు చేశారు. చివరగా చిన్నారులందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేపు మంథని నియోజకవర్గానికి రానున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త**
మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ఘనవిజయం సాధించి రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన తరువాత దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో తొలిసారిగా నేడు సోమవారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుండి వరంగల్ మీదుగా కాటారం మండలానికి చేరుకోనున్న మంత్రి శ్రీధర్‌బాబు ఘన స్వాగతం పలుకటానికి కాటారం డివిజన్‌లోని కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్ల సిద్దం చేస్తున్నారు. కాటారం మండల శివారు నుండి కాటారం వరకు ర్యాలీగా నిర్వహించిన అనంతరం కాటారంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారు. అనంతరం మహాదేవపూర్‌కు చేరుకుని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఈ మేరకు కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హార్, పలిమెల మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు మంత్రి శ్రీధర్‌బాబు రాకకు ముస్తాబు చేస్తున్నారు.

## పేద క్రైస్తవుల కోసమే క్రిస్మస్ వేడుకలు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త.**
పేద క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలను అందజేస్తున్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో క్రిస్మస్ కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిల్లి పాది సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకునేలా ప్రభుత్వం ఈ కానుకలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కాంగ్రెస్ నాయకులు తూము మధు, సంఘ స్వామి, చిలక రమేష్ తదితరులున్నారు.

## పారమిత విద్యాసంస్థలలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**
కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్ధులకు క్రిస్మస్ చెట్టు తయారీ, క్రిస్మస్ తాత బొమ్మ చితలేఖనం పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత పిల్లలకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ౖపసాదరావు తల్లిదండ్రులకు, విద్యార్ధులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ప్రొగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



# అవినీతిపై సమగ్ర విచారణ జరపండి, ప్రభుత్వ భూములు కాపాడండి



## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికు ఫిర్యాదు చేశారు. రోడ్లు డ్రైనేజీ పనులకు సంబంధించి, జంక్షన్‌ల సుందరీకరణలో జరిగిన అవినీతి, స్మార్ట్ సిటీ పనులలో భాగంగా తొలగించిన ఎలక్ట్రిక్ పోల్స్‌ను సంబంధిత డిపార్ట్మెంట్‌కు అప్పచెప్పకుండా స్క్రాప్ కింద అమ్మడం గురించి బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మాజీ మేయర్ స్మార్ సిటీ పనులలో 130 కోట్ల అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపించాలని, ఈ అవినీతి భాగోతంలో ఎవరి ప్రమేయం ఎంత అనేది తేలే విధంగా విచారణ జరిపించాలని కోరారు. గత కొంత కాలంగా నగరం, శివారు గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైనాయని, ముఖ్యంగా సీతారాంపూర్ 71 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని డిజిటల్ సర్వే చేపించి హద్దులు పెట్టించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. వీటన్నిటిని మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి కూడా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్, ఎండి.తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రహేమాన్, కంకణాల అనిల్ కుమార్, ఇర్ఫాన్, రోళ్ళ సతీష్, కుర్ర పోచయ్య, మహమ్మద్ భారీ, షేక్ శేహెన్ష, బషీర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు




కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించేటువంటి క్రైస్తవుల పవిత్ర పర్వదినమైనటువంటి క్రిస్మస్ సంబరాలను కరీంనగర్‌లోని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి కోసం జీసస్ చేసిన సందేశాలు చాలా గొప్పవని కొనియాడారు. శాంతియుతమైన జీవనాన్ని గడిపినపుడే మనిషిలోని మానవత్వం మూర్తీబవిస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ సమాజంలోని ప్రజలందికీ ఐకమత్యాఇన్న గురించి తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక అలరించింది. విద్యార్థులు ఆలపించిన పాటలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రమణరావు, విజయలక్ష్మిలు క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలవాలి

### కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా కరీంనగర్‌లోని పలు ఆలయాల్లో పూజలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్‌లోని మార్కెట్ ఏరియా, మంకమ్మతోట శ్రీ వెంకటేశ్వర స్వామివార్ల ఆలయాలతో పాటు, మంకమ్మతోటలోని శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయాల్లో స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ రాష్ట్రం సభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్,



బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు పిట్టల శ్రీనివాస్, కిరణ్మయి, మల్లేశం, సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు, సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ యొక్క విశిష్టతను పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ క్రిస్మస్ కార్నివల్, క్రిస్మస్ సంబరాలు




కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని, సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని, ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా పండుగ వాతావరణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కార్నివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు సమతూల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించుకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం, వారు ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేశారు.

## భగవతిలో గీతా జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని భగవతి పాఠశాలలో శనివారం గీతా జయంతిని పురస్కరించుకొని గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా విద్యార్థులు సమక్షంలో కృష్ణుని విగ్రహానికి పూలమాలతో అలంకరించి భగవద్గీతను పూజించి, దీప ప్రజ్వలనతో ఆరంభించారు. కార్యక్రమాన్ని గీతా శ్లోకంతో ఆరంభించి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక గ్రంధానికి జయంతి వేడుకలను నిర్వహించుకునే




ఘనత కేవలం మన భగవద్గీతకే దక్కిందని, అంతటి వరాన్ని కృష్ణుడు మానవ ప్రపంచానికి అందించిన ఒక అమృత కావ్యంగా, వ్యక్తిత్వ వికాస గ్రంధంగా ప్రపంచ దేశాలు గుర్తించాయని ఉపాధ్యాయులు భగవద్గీత గొప్పదనం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులందరూ భగవద్గీత శ్లోకాలను పఠించగా పలువురు ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల



అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అన్నారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కరాటే పోటీలలో కళాశాలకు చెందినటువంటి సామ చక్రి, అండర్ 19, 58 కిలోల విభాగంలో కరాటేలోని స్పారింగ్‌కు ఎంపికైయ్యాడని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని అభినందనలు తెలియజేశారు. ఎంపికకావడానికి చేయూతనిచ్చిన కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వసంత్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఎన్నికలలో ప్రశ్నించే వారినే గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కె.స్వామి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి కార్మికులకు అనేక లోకల్ అగ్రిమెంట చేయించి, కార్మికులకు కోల్ ఇండియాలో లేని అగ్రిమెంట్ చేయించామని ఆయన తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, నరసింహన్, ఆరెల్లి పోచం, రంగు శ్రీనివాస్, సంకె అశోక్, మాదన మహేష్, బోగె సతీష్ తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో.. వైకుంఠ ఏకదశి ఉత్తర ద్వార దర్శనాలు

**కిక్కిరిసిపోయిన ఆలయాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





పవిత్ర మార్గశిర మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే ఏకదశిని ముక్కోటి ఏకదశిగా హిందువులు శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే శనివారం నాడు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో వైష్ణవ దేవాలయాలను సర్వంగా సుందరంగా ఆలంకరించారు. ఈ పవిత్రదినాన వైకుంఠంలో ముక్కోటి దేవతలు కదలివచ్చి శ్రీ మహావిష్ణువును ఉత్తర ద్వారం గుండా ఆలయానికి ప్రవేశించి, దర్శించుకుంటారని శాస్త్రాలు వెల్లడిస్తున్నాయి. పవిత్రమైన ఈరోజును భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి, సీతరామ చంద్రస్వామి, శ్రీ లక్ష్మీనర్సింహస్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ విష్ణువు ఆలయాలలో భక్తులు శ్రీమన్నారయనున్ని అత్యంత భక్తిశద్ధలతో అర్చనలు, అభిషేకాలు చేసి పునీతుల వుతారు. అన్ని రోజులలో ఉత్తర ద్వారాన్ని మూసివుంచి, ఒక ముక్కోటి ఏకదశి నాడే ఉత్తర ద్వారాన్ని తెరుస్తారు. హుజురాబాద్‌లోని శ్రీ వెంకటేశ్వ రస్వామి ఆలయం, సీతరామ చంద్రస్వామి ఆలయం, జమ్మికుంటలోని శ్రీ వెంకటేశ్వం ‌స్వామి, సీతరామచంద్రస్వామి ఆలయం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంతో పాటు అపర భద్రాద్రిగా పిలవబడే ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకదశి పర్వదినం సందర్భంగా భక్తులు వైకుంఠ ఉత్తర ద్వార దర్శనాలు చేసుకొనుటకు ఆలయంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఈ ఆలయాలలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ దంపతులతో పాటు పట్టణాలకు చెందిన పలువురు ప్రముఖులు శ్రీమన్నారయున్ని శనివారం తెల్లవారుజామునే దర్శించుకున్నారు. వావిలాల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశి సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా ఆలంకరించారు. కమలాపూర్‌లోని శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. జమ్మికుంట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్షలాది రూపాయల వ్యయంతో వైకుంఠంలో స్వామి వారి దశవతారాలను ఒక్కొక్క ఆలయంగా ఆలంకరించి, శ్రీ మహావిష్ణువును, శ్రీదేవి, భూదేవిలను నీటి కొలనులో ఆవిష్కరించారు. ఈ విధంగా ఏర్పాట్లు చేయడంతో పట్టణంలోని భక్తులను స్వామి వారి వైకుంఠద్వార దర్శనం ఏంతగానో ఆకర్షించింది. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

హుజూరాబాద్ వార్త

## బిసి హాస్టల్‌లో బ్లాంకెట్లు పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని బిసి హాస్టల్ లో శనివారం వార్డెన్ శంకరయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. హాస్టల్ లో ఉండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు చలికాలం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పంపిణీ చేసిన బ్లాంకెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు పరీక్షలను దృష్టిలో పెట్టుకుని చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకురావాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శంకరయ్య, హాస్టల్ సిబ్బంది, రాజు, రవి, రాజమౌళి, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోతకుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్


కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మగవారికి కోతకుట్టులేని అతి సులువైన కుటుంబ నియంత్రణ (ఎన్ఎస్వి) ఆపరేషన్‌లు నిర్వహించారు. శనివారం కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ యాకుబ్ పాషా, డాక్టర్ నాగరాజు సర్జన్లుగా మగవారికి కోతకుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉప్పల్, కమలాపూర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దర్శనం కల్పించారు. కాగా కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హజరై శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చిన బుగ్గారం మహిళ బిడి కార్మికులు

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలానికి చెందిన మహిళలు,పిఎఫ్ కార్డు ఉండి బిడి ఫించన్‌కు అర్హత ఉన్న కానీ ఫించన్ రావడం లేదని అని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ యొక్క ఫించన్‌లు త్వరలో వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు నగునూరి నర్సా గౌడ్,పెద్దనవేణి శంకర్,సిగిరి అంజిత్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల మార్కండేయ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను అనుమతించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మాజీ ఎంపిపి భోగ రాజలింగం, మాజీ ఎంపిటిసి దూస వెంకన్న, బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్, పద్మశాలి సంఘం నాయకులు గాజుల రాములు, కొక్కుల శ్రీనివాస్, కుసుమ శంకరయ్య, వడ్డేపల్లి శశాంత్, కుసుమ గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపుకున్న జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా టిఎన్జీవోల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లాకార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు.టిఎన్జీవోల భవన్‌లో ఉద్యోగులందరి సమక్షంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు.జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు,జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు రవీంధర్, హకీం,సునీత్,శ్రీనివాస్,శ్రీకాంత్,ప్రశాంత్,మమత,శ్రావణి,ఇంద్రజ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉయ్యాల ఎల్లయ్య వృత్తి నిర్వహణ లో భాగంగా శనివారం ఉదయం తాటి వనంలో తాటిచెట్టు ఎక్కు తుండగా ప్రమాదవశాత్తు జారీ క్రింద పడడంతో తీవ్ర గాయాలు కావడంతో గమనించిన తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్థానిక సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన మేరి క్రిస్మస్ వేడుకల్లో రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ముందుగా స్కూల్ స్టాఫ్ ఎమ్మెల్యేకు పూలబొకే అందజేసి ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. స్కూల్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలని, విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. తాను పుట్టి పెరిగిన రామగుండం అంటే ప్రత్యేకమైన ప్రేమని, రామగుండంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే సంకల్పంతో దాదాపుగా 25 సంవత్సరాలుగా పోరాట ఫలితమే నేడు ఎమ్మెల్యేగా గెలుపొందడమని, విద్యార్థినీ, విద్యార్థులందరూ కష్టంతో కాకుండా, ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశించారు. అనంతరం స్కూల్ సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# గుర్తింపు సంఘాల నాయకుల ఆస్తుల వివరాలపై సిబిఐచే విచారణ జరిపించాలి

**- అఖిల భారత సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి గుర్తింపు సంఘాల నాయకుల ఆస్తుల వివరాలపై సిబిఐచే విచారణ జరిపించాలని అఖిల భారత సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ ఇంక్లయిన్‌లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బ్రాంచి ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య పాల్గొనగా, ఆయనతోపాటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఉన్నారు. వేలాది మంది యువ కార్మికులను చైతన్య పరచడానికి వేజ్‌బోర్డు అంశాలు బుక్ రూపంలో ముద్రించి కార్మికులకు ఈ సందర్భంగా అందించారు. ఇప్పటి వరకు గుర్తింపు సంఘంగా ఉండి కోట్ల రూపాయలను సంపాదించిన నాయకులపై సిబిఐచే విచారణ జరిపించి, ఏ విధంగా కోట్ల రూపాయలు సంపాదించారో కార్మికులకు తెలియజేయాలని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లోని 5వ నెంబర్ మీద ఉన్న ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి సిఐటియుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, నామని బిక్షపతి, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి, గజేంద్ర, రఘువరన్, మల్లేష్, బుగ్గారం శ్రీనివాస్ తదితరులున్నారు.

# బిల్లులు చెల్లించడం లేదంటూ సర్పంచ్ నిరసన

**- ఎంపిడిఓ కార్యాలయం ముందు బైఠాయింపు**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ నిరసన చేపట్టారు. శనివారం ముత్తారం ఎంపిడిఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించి గత ఎనిమిది నెలలుగా బిల్లులు చెల్లించకుండా తనను ఎంపిడిఓ, ఎంపిఓ, కార్యదర్శి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలుండగా, 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి బిల్లుల చెల్లింపు చేసి, తాను గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తూ, తనను మనోవేదకను గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన పర్మిషన్‌ను గ్రామ సభలో వార్డు సభ్యుడు తనపై దాడి చేసి, పంచాయతీ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన అధికారులకు కార్యదర్శి ఫిర్యాదు చేయకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. గ్రామంలో పలు సమస్యలపై సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తమకు తెలవకుండానే గ్రామ సభలు ఏర్పాటు చేసి సర్పంచ్ సంతకం లేకుండా, ఉప సర్పంచ్, కార్యదర్శి కలిసి తీర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అదనపు కలెక్టర్‌కు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జన్మదినం సందర్భంగా టిఎన్‌జీవో అసోసియేషన్ వారు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఎన్‌జివో సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, సహా అధ్యక్షులు నూగూరి సుధీర్, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత ఇతరులున్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యా సంస్థలకు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల ప్రకాష్ రావు, కజ్జపు భగవాన్, మంచాల సతీష్, జావిద్, మధు, ముత్యాల లింగమూర్తి, కె.రమణా రెడ్డి, ఆర్.భాస్కర్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## కళ్లకు గంతలతో ద్విచక్ర వాహనం నడిపిన మేజిక్ హరి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి డే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 1 పరిధి జిడికె 2, 2ఎ గని విశ్రాంత మైనింగ్ సర్దార్ మేజిక్ హరి శనివారం కళ్లకు గంతలతో మోటార బైక్ డ్రైవింగ్ చేశాడు. జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం చింతల శ్రీనివాస్ గంతలను పరీక్షించిన అనంతరం హరి కళ్లకు కట్టగా, జిఎం కార్యాలయం నుంచి సాయంత్రం కార్యక్రమం జరిగే జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం వరకు బైక్ నడపటం చూపరులను ఆశ్చర్యానికి గురి చేసింది.

## క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం స్థానిక బృందావన్ గార్డెన్‌లో జరిగిన పేద క్రైస్తవ కుటుంబాలటకు క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో 1000 మంది క్రైస్తవ కుటుంబాలకు కానుకలను పంపిణీ చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతి పేద క్రిస్టియన్ కుటుంబాలకు అందజేస్తామని, ప్రతి పేద కుటుంబానికి కానుకలు అందే విధంగా సక్రమంగా పని చేయాలని తెలిపారు. కానుకలు తక్కువ వస్తే ఇంక కొన్ని తెప్పించి అందజేయాలని, ఎవరూ కూడా కానుకలు రాలేదని అనకుండా ప్రతి పేద కుటుంబానికి ఇవ్వాలని అన్నారు. మన రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి కోసం నా శక్తికి మించి పని చేస్తానని అన్నారు. త్వరలో ప్రజా దర్బార్ నిర్వహిస్తానని, తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. ఏసు ప్రభు ఆశీర్వాదంతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.

## రైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సూర్యుడు రాక ముందే పొలంలో చేరి, పొద్దంటి నుంచి పని చేసి రాత్రి పూట చుక్కలను చూసి దుక్కిదున్ని పొతం చేసి గూటికి చేరి మట్టిని గెలిచి ముత్యపు గింజలు పండించే వారు అన్నదాత రైతులని, రైతుల దినోత్సవం సందర్భంగా జాతీయ బిసి సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్, జెఎన్‌టియు జెఎసి రాష్ట్ర కన్వీనర్ఆకుల స్వామి వివేక్ పటేల్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మేరీమాతా శాంటాక్లాస్ వేష దారణలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగరావుమాట్లాడుతూ క్రీస్తు బోదనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రబావితం చేశాయని అన్నారు. ఏసుక్రీస్తు శాంతి కరుణ ప్రేమతో జీవించారని, ఏసుక్రీస్తు జీవన గమనం నేటికి ఆచరీణయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి శంబయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆల్ఫోర్స్ పాఠశాలలో ముక్కోటి ఏకాదశి ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**




మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో ఉన్నాం... హుందాగా వ్యవహరించాలి

- కెటిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు
- అధికారంలో ఉన్నామని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదు
- మండల బిఆర్ఎస్ నాయకులు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శుక్రవారం సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో కెటిఆర్‌పై జడ్పిటిసి అనుచిత వ్యాఖ్యలు చేస్తేనే స్పందించానని అన్నారు. బిసి నాయకుడిగా ప్రజా జీవితంలో ఉండి సేవ చేస్తున్నానని అన్నారు. పార్టీ మారడం మీ ఇష్టం కానీ కెటిఆర్ సర్పంచ్‌లను పట్టించు కోలేదని అనడం సరికాదని అన్నారు. వేల కోట్లతో సిరిసిల్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కెటిఆర్‌దని, కెటిఆర్ ఎమ్మెల్యేగా ఉండటం మనందరి అదృష్టం అని అన్నారు. ప్రతి సంస్థను సిరిసిల్లకు తెచ్చి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి కెటిఆర్ అని తెలిపారు. జడ్పిటిసి అనారోగ్యంతో ఉంటే వాళ్ల ఇంటికి మంత్రులను తీసుకు పోయి పరామర్శించిన మంచి మనస్సున్న వ్యక్తి కెటిఆర్ అని అన్నారు. శుక్రవారం రోజున జడ్పిటిసి భర్త లింగారెడ్డి తన మీద దాడి చేయ డానికి వచ్చి ఎలా తిరుగు తావో చూస్తామని బెదిరించాడని అన్నారు. మరోసారి కెటిఆర్ గురించి మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. అలాగే జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిపి పడగల మానసలు మాట్లాడుతూ ప్రజలపై ప్రేమ ఉంటే కాంగ్రెస్ నేతలు వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు రోడ్డు మీదకి వస్తే కాంగ్రెస్ నేతలు తట్టుకోలేరని అన్నారు. సర్పంచ్‌లకు ఏ సమస్యలున్న కెటిఆర్ స్పందించి పరిష్కరించారని అన్నారు. రోజుకో ప్రెస్ మీట్ పెడుతూ కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. అధికారం ఉందని అహంతో మాట్లాడటం పద్ధతి కాదని తెలిపారు. సర్పంచ్‌ల సమస్యలపై మాట్లాడానని చెప్పిన జడ్పిటిసి ఒక్క జనరల్ బాడీ మీటింగ్‌కు వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. సర్పంచ్‌ల కోసం పార్టీ మారినానని అనడం సరికాదని అన్నారు. రెండు సార్లు జడ్పిటిసిగా టికెట్ ఇచ్చి గెలిపించిన వ్యక్తి కెటిఆర్ అని, ఇది జడ్పిటిసి గుర్తుంచుకోవాలని అన్నారు. ఏ గ్రామాన్ని చూసిన అభివృద్ధి, సంక్షేమమే అది కెటిఆర్ వల్లనే అనే విషయం మరవద్దని అన్నారు. కెటిఆర్‌పై అవాకులు పేలితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నేతలు పూసపల్లి సరస్వతీ, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, కోడూర్ భాస్కర్, వలకొండ వేణుగోపాల్ రావు, రామ్ రెడ్డి, రమణారెడ్డి, రామా గౌడ్, అవధూత మహేందర్, ఎల్లం, మోహన్‌రెడ్డి,రామచంద్రం తదితది తరులున్నారు.

## అక్షయ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై ఉపేంద్రచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ దైనందిన జీవితంలో క్యాలెండర్ క్రీయశీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. జీవిత గమనంలో గుర్తుంచుకోవల్సిన రోజులను కాలామానిని మనకు గుర్తుకు తెస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృదా చేసుకోకుండా విద్యాబ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయ సిబ్బంది పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్థంభ వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారాం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గరుడ ఆంజేయస్వామి ఆలయంతో పాటు నవగ్రహ నాగదేవత ధ్వజస్తం శిఖర ప్రతిష్టాపన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఉదయం ప్రారంభమైన ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగనున్నాయి. ప్రతిష్టాపన సందర్భంగా అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ ఆధ్వర్యంలో మొదటి రోజు కలశ గణపతిపూజ,స్వస్తి పుణ్యవచనం,పంచగవ్య ప్రాశన,యాగశాల ప్రవేశం,నవగ్రహ వాస్తు యోగిని క్షేత్రపాలక భద్ర మండలి మంట అగ్నిపర్తి స్థాపన హోమాలు,తదితర పూజలు నిర్వహించారు. ప్రతిషాటపన విగ్రహాలు ఊరేగింపుగా మంగళ హారతులతో భజనలతో,ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ మాట్లాడుతూ గంగారం గ్రామంలో శ్రీ గరుడ ఆంజనేయస్వామి దేవాలయంలో నవగ్రహ నాగదేవత ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని నేటి నుండి ప్రారంభమై 25 తేదీ వరకు ఉత్సవాలు కొనసాగున్నాయన్నారు. 24 తేదీన స్థాపిత దేవత పూజలు,హోమాలు విగ్రహాలకు జలాధివసం స్థాపిత దేవత పూజలు,హోమాలు దాని అధివాసం పుష్పాదివాసం, పలాధివాసం, నిర్వహిస్తామని 25 తేదీన ఉదయం నుంచి నిత్య పూజలు 9 గంటల 17 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మకర లగ్నం పుష్కరాశ,సుమ ముహూర్తమున యంత్ర ప్రతిష్టాపన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రతిష్టాపన కార్యక్రమాలు విజయవంతం చేయాలని అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడి తిరుపతిగౌడ్,మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి,గరుడా ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ ఈర్ల ఓదెలు,అభివృద్ధి కమిటీ సభ్యులు,అర్చకులు,తదితరులున్నారు.

## చల్లూరులో వికసిత భారత్ సంకల్ప యాత్ర

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం చల్లూరు, మామిడాలపల్లి, ఇప్పలపల్లి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందిన తీరుపై తెర ద్వారా మండలంలో ఎంపిడివో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజాత కిషన్ రెడ్డి, జ్యోతి రమేష్, ఎనగంటి విజయ శ్రీనివాస్, ఎంపిటిసిలు మూల రజిత పుల్లారెడ్డి, సవిత మల్లయ్య లతో పాటు అధికారులు, బిజెపి నేతలు రామిడి ఆదిరెడ్డి, నర్సింహా రాజు తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శనివారం చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. మాజీ జడ్పిటిసి పొద్దు లింగారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్లు ముస్కు ముకుంద రెడ్డి, అంచ రాంరెడ్డిలు కలిసి శాలంవాలతో సన్మానించారు.



# ప్రజా సమస్యలపై చర్చించే సభలో వ్యక్తిగత విమర్శలు ఏంటి

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

– కాంగ్రెస్ నాయకులపై అవాకులు చెవాకులు పేలితే ఊరుకోం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శుక్రవారం సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ సిరిసిల్లకు రెండు సార్లు మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కెటిఆర్ ఏ సభకు హాజరు కాకపోవడం గమనార్హం అని అన్నారు. గ్రామాల్లో చేసిన పనులకు, సర్పంచ్‌లు బిల్లులు ఇవ్వని చరిత్ర కెటిఆర్‌దని మండిపడ్డారు. సర్పంచ్‌లకు ఇంత వరకు బిల్లులు ఇవ్వకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నాయకులు కొల్లగొట్టిన విధానాన్ని కాంగ్రెస్ నేతలు బట్టబయలు చేస్తున్నారని పేర్కొన్నారు. కెటిఆర్ పేరు చెప్పుకొని తన అనుచరులు పథకాలపై కమీషన్ దోచుకొని కోట్లకు పడగలు ఎత్తింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సమస్యలను చెప్పుకుందామంటే సర్పంచ్‌లకు సమయం ఇవ్వని ఘనత కెటిఆర్‌దని అన్నారు. రెండు పర్యాయాలు జడ్పిటిసిగా గెలిచి ప్రజా సేవ చేసిన మంజూల లింగారెడ్డి మీద వ్యక్తిగత దూషణలు చేయడం హేయమైన చర్యని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను మీ పార్టీలోకి గుంజుకున్న ఘనత



మీది కాదా, వాళ్లు కూడా రాజీనామా చేసి వచ్చారా చెప్పాలి అని అన్నారు. మండలంలో అవినీతికి పాల్పడ్డ బిఆర్ఎస్ నేతల చిట్టా మొత్తం ఉందని, రోజొక్కటి బయట పెట్టి ప్రజా క్షేత్రంలోనే శిక్షిస్తామని అన్నారు. 28వ తేదీన గ్యాస్ రూ.500 సిలిండర్, ఫించన్ 4వేలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రజా సేవలో ఉండే ఏ పార్టీ నేతలకైనా కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై అవాకులు పేలితే ప్రజా క్షేత్రంలో బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్, పొన్నాల పరుశ రాం, మునిగెల రాజు, బాలసాని శ్రీను, గడ్డం మధూకర్, నాగరాజు, భరత్, శ్యాం తదితరులున్నారు.

# మహా ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

– భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

*చందుర్తి, ప్రభాతవార్త.*

ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, లింగంపేట, కట్టలింగంపేట సీతారామచంద్ర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనాన్ని శనివారం ఉదయం 5గంటల నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు, కందాళై వెంకటరమణ చార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముక్కోటి ఏకాదశి మహా ఘనంగా నిర్వహించామని తెలిపారు. వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారని, మహావిష్ణువు గరుడ వాహనదారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూ లోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని, దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని అన్నారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందు వల్ల గ్రామ భక్తులు వివిధ



గ్రామాల భక్తులు, మహిళలు ఉదయం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. అలాగే జనవరి 14వ తేదీన శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, కల్యాణ కార్యక్రమానికి మండల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఉత్తర ద్వార దర్శనంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఆర్జీ 1లో హెచ్‌ఎంఎస్ ఎన్నికల ప్రచారం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు మరో మూడు రోజులు మాత్రమే మిగిలుండటంతో బొగ్గు గనులపై కార్మిక సంఘాల ప్రచారం హోరెత్తుతున్నది. హెచ్‌ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైన్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ తరాజు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ శుక్రవారం ఆర్జీ 1 పరిధి సింగరేణి అన్వేషణ విభాగంలో ఎన్నికల ప్రచారాన్ని హెచ్‌ఎంఎస్ రామగుండం రీజియన్ ఉపాధ్యక్షుడు తోట వేణు నిర్వహించారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌ను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. సీరియర్ నెంబర్ 12 తరాజు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల నారాయణ,



అబ్దుల్ ఖయ్యుమ్, దారవేన కొమురయ్య, శ్రీధర్, రాంచంద్రారెడ్డి, ఓదెలు, సంపత్, రమేష్, సమ్మయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి మున్నూరు కాపు అధ్యక్షుడు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



ముస్తాబాద్ మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగాని రాజు వేములవాడ శాసన సభ్యుడు, ప్రభుత్వ విప ఆది శ్రీనివాస్‌ను ఆత్మీయంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని, అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొప్ప నర్సయ్య, బొప్ప శంకర్, కుక్కల దేవేందర్, జిల్లెల్ల మల్లేశం, వరద దినేష్, బొప్ప వెంకటి తదితరులున్నారు.

## పివికి ఘన నివాళి

*ముత్తారం, ప్రభాతవార్త.*

బహుబాషా కోవిదులు, మాజీ ప్రధాని పివి నర్సింహా రావు వర్ధంతిన ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పివి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడుగ ఆదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, నాయకులు అనుము గోపి, తీగల సత్యనారాయణ రావు, బండ రాజిరెడ్డి, భూషణవేణ దేవేందర్, బాలసాని రాజ్‌కుమార్, చల్ల సది, ముదురు కోళ్ల నగేష్ తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## జేమ్స్ రెడ్డి చర్చిలో క్రిస్మస్ వేడుకలు

– క్రైస్తవులకు బట్టలను పంపిణీ చేసి, కేక్ కట్ చేసిన ప్రజాప్రతినిధులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జేమ్స్ రెడ్డి చర్చిలో మండల పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బట్టల పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పడగల మానస, ఎంపిటిసి కోడి అంతయ్యలు క్రైస్తవ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస రాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూసపల్లి సరస్వతి, ఎంపిటిసి కోడి అంతయ్య, సింగల్ విండో వైస్ ఛైర్మన్ ఎగు మామిడి రమణారెడ్డి, ఎఎంసి ఛైర్మన్ కందుకూరి రామా గౌడ్, అబుకర్, మండల చర్చి పాస్టర్లు తదితరులున్నారు.

## క్రిస్మస్ పురస్కరించుకొని క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని దత్తసాయి పంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని క్రైస్తవులకు శనివారం బట్టల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ గణేష్ నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి హాజరై క్రైస్తవ కుటుంబాలకు దుస్తులను అందించారు. అనంతరం పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రెవెన్యూ సిబ్బంది, క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో శ్రీరాముని పవిత్ర అక్షింతల ఊరేగింపు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరం అక్షింతలను శనివారం ముస్తాబాద్ మండలంలోని మంగళగడ్డ వీరాంజనేయ దేవాలయంనకు తీసుకొచ్చి మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దేవాలయం నుంచి శివ కేశవ ఆలయం వరకు పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు నృత్యాలు కోలాటాలతో పట్టణం పులకించి పోయింది. భక్తులు జై శ్రీరామ్... జై శ్రీరామ్ అనుకుంటూ నినాదాలు చేస్తూ ఘనంగా ఊరేగింపు కనుల పండుగగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసిన

## ఐఎన్‌టియుసి జిల్లా విద్యుత్ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల ఎన్నికైన శాసనసభ్యులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ధర్మపురిలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా విద్యుత్ ఉద్యోగులు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి ఆయన చిత్రపటాన్ని అందజేసిన ఇన్‌టక్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను వివరించారు.ఆయినా సానుకూలంగా స్పందించి విద్యుత్ శాఖమంత్రిని కలిసి మాట్లాడి అతి త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యు త్ఉద్యోగ ులు,నాయక లు,ఎన్. బాబు,శం కర్,ప్రమోద్,ప్రకాష్,రవీంధర్‌రెడ్డి,ధర్మపురి సబ్ డివిజన్ సెక్రటరీ కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో రైతు దినోత్స వ వేడుకలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు నేతృత్వంలో ఆయిల్ ఫామ్ సాగును సందర్శించి, రైతు మర్రి రెడ్డిని శాలువాతో సన్మానించారు. వ్యవసాయాధికారి దుర్గారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీపై ఆయిల్ ఫామ్‌ను అందజేయడం జరుగుతుందని అన్నారు. మిగిలిన రైతులకు 90శాతం సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని అన్నారు. ఐదెకరాలు పైబడిన రైతులకు 85శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ ఫామ్ క్లస్టర్ ఆఫీసర్ కట్కూరి చంద్రయ్య ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, బత్తుల కమలాకర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి యోగేశ్వర్ తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన పాపరవేణి మల్లేష్ యాదవ్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయం అందించిన కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందాటి తిరుపతి యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఆసాని మైపాల్ రెడ్డి, పన్యాల దుర్గారెడ్డి, కడారి రామ్ రెడ్డి, రాగిపల్లి జీవన్ రెడ్డి, నక్క నరేష్, ప్రశాంత్ రెడ్డి, హరీష్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన నరేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి,జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఆల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ వి.నరేంధర్‌రెడ్డి.

# చందుర్తి సింగల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

## జిల్లా సహకార అధికారికి తీర్మాణం అందజేత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడుకు శనివారం సహకార సంఘం డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణాన్ని అందజేశారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఇందులో ఎన్గల్ డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రస్తుతం చందుర్తి సింగల్ విండో చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ కొనసాగుతున్నారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఏడుగురు సభ్యుల మద్దతుతో చైర్మన్ పగ్గాలు చేపట్టారు. ఇందులో నుంచి సింగల్ విండోవైస్ చైర్మన్ పుల్కం మోహన్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ప్రస్తుత చైర్మన్‌కు డైరెక్టర్ల మద్ధతు తగ్గింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఏడుగురు సభ్యుల మద్ధతు ఉంది. దీంతో చైర్మన్ శ్రీనివాస్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. అధికార పార్టీకి చెందిన ఏడుగురు డైరెక్టర్లతోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు గుడిసె రమేష్, నగరం శోభ కూడా చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. మొత్తం 12 మంది డైరెక్టర్లకు గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. దీంతో ప్రస్తుత చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌కు పదవీ గండం ఏర్పడనుంది.

## శ్రీశ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉత్తర ద్వారం గుండా స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఉదయత్ పూర్వం నుంచే బారులు తీరిన భక్తులు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల సేవతో ఆలయం ప్రదక్షిణాలు చేసిన అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి అమ్మవార్ల దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పనతుల వేణుగోపాల్,ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్నశర్మ,రుద్రంగి గోపాల కృష్ణ,శేషశర్మ,రాఘవ్‌శర్మ ఆలయ నిర్వాహకులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినం దించి,శు భాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరే గంగమల్లు,కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల మల్లయ్య,కార్యదర్శి పుల్ల మహేష్,సంయుక్త కార్యదర్శి పుల్ల మల్లికార్జున్,క ురుమ సంఘం నాయకులు,పుల్లరాజు,పుల్లగుట్ట రాజు,బండారి మల్లయ్య,పుల్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు రంగు మహేష్‌గౌడ్ కుమారుడికి జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కాగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ ్కుమార్,మోరపల్లి గ్రామానికి చెందిన పిన్నంశెట్టి లింగయ్య,అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల పట్టణంలోని 9వ వార్డులో జగిత్యాల పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ ఓద్ది శ్రీలత రామ్‌మోహన్‌రావు తండ్రి అనంతారం గ్రామానికి చెందిన నర్సింగరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సంబందిత వైద్యులను అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే.వెంట ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేంధర్‌లు తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని పివి నరసింహారావు సేవలు చిరస్మరణీయం

### మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

దివంగత ప్రధాని పివి నరసింహారావు మంథని ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. శనివారం పివి నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పివి నరసింహారావు చిత్ర పటానికి ఎంపిపి కొండ శంకర్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గమునకు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన పివి నరసింహారావు రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశాడని ఆ సమయంలో మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడన్నారు. అదేవిధంగా దేశ ప్రధానిగా పనిచేసిన ఘనత పివికి దక్కిందన్నారు. ఆయన చూపి మార్గంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, ఎంపిటిసి పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాచిడి రవితేజగౌడ్, పార్వతి కిరణ్‌పటేల్, కుడుదుల వెంకన్న, శ్రీనివాస్‌యాదవ్, మంథని సత్యం, పేరవేన లింగయ్యయాదవ్, మంథని రాకేష్, ఎరుకల రమేష్, మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివికి మంత్రి శ్రీధర్‌బాబు ఘననివాళి


మంథని - ప్రభాతవార్త



మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర రాజధానిలోని పివి జ్ఞాన భూమి వద్ద శనివారం మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో కలసి పివి జ్ఞానభూమి వచ్చిన మంత్రి శ్రీదర్‌బాబు పివి నరసింహారావు సమాదికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యేగా 4పర్యాయాలు గెలిచిన పివి నరసింహారావు మంథని నియోజకవర్గమునకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పివి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పివికి నివాళులు

మంథని - ప్రభాతవార్త



మాజీ ప్రధానమంత్రి దివంగత పివి నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలో పివి నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు పివి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివి నరసింహారావు రాజకీయ చతురతుడని, బహుబాషా కోవిదుడని ఆయన చూపిన మార్గంలో అందరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, నాయకులు రాజుగౌడ్, కొట్టె రమేష్, బొద్దు మహేందర్, ఉడుత లింగయ్య, వంశీరాజ్, మాచిడి సత్యనారాయణగౌడ్, పొన్నం మోహన్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, సదానందంగౌడ్, తాటి సమ్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయం

### ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామునుండే భక్తులు ఉత్తర ద్వారంలో శ్రీ లక్ష్మినారాయణ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయాన్ని అందంగా పూలతో ముస్తాబు చేశారు. స్థానిక కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డితో పాటు మంథని మండల నుండి అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

# గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం గురించి వినతి

### గల్ఫ్ కార్మికులకు సంక్షేమ పథకాన్ని అమలు చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం త్వరగా చర్యలు చేపట్టాలని టిపిసిసి గల్ఫ్ ఎన్నారై కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి బృందం శనివారం హైదరాబాద్‌లో టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్‌కుమార్‌ను కలిసి చర్చించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలతో ,గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ బృందంలో మంద భీంరెడ్డి ,స్వదేశ్ పరికిపండ్ల,బైర దేవ్ యాదవ్,తేలు బాషా,మాదం వినోద్,రంజిత్ ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఓల్డ్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 27 నుండి హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు అండర్ 17 విభాగంలో పోటీలకు ఓల్డ్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న కుట్ల మంజునాథ్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మంజునాథను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చంద్రశకర,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు ఆనందరావు,సూర్య ప్రకాష్ అభినందించారు.



మంథని వార్త

# ఫిలింసెన్సార్ బోర్డు సభ్యునిగా భోగోజు శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రీజియన్ ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యునిగా మంథని బిజెపి సీనియర్‌నాయకుడు భోగోజు శ్రీనివాస్‌ను నియమిస్తూ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ రీజినల్ ఆఫీసర్ షిఫాలి కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యునిగా భోగోజు శ్రీనివాస్ రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నాడు. కాగా తనను రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ రామ్‌నాథ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల ప్రదీప్‌రావుతో పాటు సీనియర్ బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ రైతు దినోత్సవం

మంథని రూరల్ - ప్రభాతవార్త




మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామంలో వెలుగు రేఖ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ రైతుదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులతో ఆటలపోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడారి శారదబాపు వెలుగురేఖ సంస్థ సిఈవో రజిత రవి గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాకతీయలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంటా క్లాజు, మేరి మాత వేషధారణలో నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని ఆయన బోధనలు ఆచరించదగినవని ఆయన అన్నారు. అంతకు ముందు క్రిస్మస్ కేకును చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు రవి కిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వైకుంఠ ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొన్నం





### రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### సుందరగిరి, చిన్న ముల్కనూర్ వెంకన్న ఆలయాల్లో భారీగా పోటెత్తిన భక్త జనం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం గుండ వేంకటేశ్వర స్వామి వారిని సుందరగిరి, చిన్న ముల్కనూర్ గ్రామాల్లోని వెంకన్న ఆలయాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పొన్నం దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దర్శణం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ తొమ్మిదన్నర సంవత్సరాల పరిపాలన కాలంలో కొత్త ఉద్యోగాలు రాలేదని, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు రాక కష్టాలు పడిన తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పట్టం కట్టారని, వారి నమ్మకానికి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి న్యాయం చేకూర్చే విధంగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చి ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరించే విధంగా వేంకటేశ్వర స్వామి ఆశీర్వదించాలని కోరుకున్నారు. మండలంలోని రెండు గ్రామాలైన సుందరగిరి, చిన్న ముల్కనూర్ గ్రామాల్లో వెంకన్న దర్శణం కోసం భక్తులు ఆలయాల్లో పోటెత్తారు. క్యూలైన్లో నిల్చొని స్వామి వారిని దర్శించకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఆలయ చైర్మన్ గందె సంపత్, ఈఓ రాజ్‌కుమార్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ కమిటీ డైరెక్టర్లు, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటుమల్ల రవీందర్, కర్ణగంటి మంజులారెడ్డి, దాసరి ప్రవీన్‌కుమార్, అక్కు శ్రీనివాస్, పూదరి వేణుగోపాల్, సాంబారి బాబు, ఒరుగంటి భారతి, ఎనగంధుల లక్ష్మన్, పైడిపెల్లి అంజయ్య, గట్టు ప్రశాంత్, బోయిని వంశీకృష్ణ, మకుటం రాజయ్య, గజ్జెల రాములు, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, జిల్లెల శ్రీనివాస్, రంగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలో మంత్రి తొలి పర్యటన సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది సంఖ్యలో హాజరైనారు.

# క్రిస్మస్ సోదరులకు బట్టల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామ కేఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గస్థాయి క్రిస్టియర్ సోదరులకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని క్రిస్మస్ సోదరులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించుకొవాలని తెలపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సవ్యంగా జరిగేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. క్రిస్మస్ సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, ఒరుగంటి ఆనంద్, నియోజకవర్గ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కొనుగోళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి




### జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆన్‌లైన్ కొనుగోలు అంశం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రతి వినియోగదారుడు అప్రమత్తతతో మెదలాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లత అన్నారు.డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ కామర్స్,డిజిటల్ వర్తక శకంలో వినియోగదారుల రక్షణ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ సమాజ మార్పులో భాగంగా వ్యాపార రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులతో ఈ కామర్స్ మార్కెటింగ్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 1986లో వినియోగదారుల చట్టం అమల్లోకి వచ్చిందని,అమలులో ఉన్న లోటు పాట్లను సమీక్షించి దానిస్థానంలో ప్రభుత్వం కొత్తగా 2019 వినియోగదారుల చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ కొత్త చట్టం జులై 20, 2020న అమలు అయ్యిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆన్‌లైన్ కొనుగోళ్లు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఈ క్రమంలో జరిగే మోసాలు నిలువరించేందుకు వినియోగదారుల హక్కులను కాపాడుకునేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలని, ఆ మార్పు సమాజ మార్పుకు దారితీసి ఒక ఉద్యమంగా రూపాంతరం చెందుతుందని అనడంలో ఎలాంటి అతిషయోక్తి లేదన్నారు.ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులకై పోరాటం చెయ్యాలని తద్వారా న్యాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా తునికలు కొలతల అధికారి హజీజ్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతీరాం,పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్‌దార్ రాకేష్,కాంజ్యూమర్ అవేర్‌నెస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల రాజేంధర్‌శర్మ, ఉపాద్యాక్షులు అలుగునూరి ప్రదీప్‌కుమార్, సభ్యులు కడర్ల రంజిత్‌కుమార్‌తో పాటు వ్యాపారులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

### సర్వమానవాళికి క్రీస్తు ఆదర్శం

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని శనివారం ఎంబి గార్డెన్స్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నూతన దుస్తులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగ అని అన్నారు. అదేవిధంగా ఏసు క్రీస్తు ఈ లోకానికి మానవాళిగా వచ్చి లోక పాప రక్షణ గురించి తాను శిలపై మరణం పొంది మూడు దినంల తరువాత సజీవునిగా తిరిగి లేచాడని ఏసు క్రీస్తు శిష్యులు ప్రపంచానికి వివరించారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం క్రైస్తవులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్, జడ్పిటిసిలు బండారి రామ్మూర్తి, వంగల తిరుపతి రెడ్డి, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ వైస చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సెలర్ సుదమల్ల అమ్రేష్, ఎరుకల కల్పన రమేష్, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, అన్నయ్య గౌడ్, బూత గడ్డ సంపత్, ఎం.ఎ.నదీమ్ తదితరులున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికై నిరంతర కృషి

### ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీలకతీతంగా తనతో కలిసి కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి మారు సాయిరెడ్డి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఏజెండాలోని వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించి నివేదికను చదివి వినిపించారు. మండలంలోని మెట్లచిట్టాపూర్, కొనరావుపేట గ్రామాల్లో కరెంట్ స్థంభాలను ఏర్పాటు చేయాలని, విట్టంపేటలోని ఇళ్ళపై నుండి 11 కెవి వైర్లు ఉన్న వాటిని తొలగించాలని సర్పంచ్ ఆకుల రారెడ్డి గత రెండు సంవత్సరాల నుండి చెప్పినా పట్టించుకోవడం లేదని సమస్యను తెలిపారు. మెట్లచిట్టాపూర్‌లోని పాఠశాలకు ఉపాధ్యాయులు రాకున్న వారు వచ్చినట్లు హాజరు వేసుకుంటున్నారాని, ఆత్మకూర్‌లోని పాఠశాలలో పదవ తరగతిలోని విద్యార్థులు బోర్డు పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారాని, మేడిపల్లిలో పదవ తరగతి గణితము, సాంఘిక శాస్త్రములను బోధించడానికి ఉపాధ్యాయులు లేరని పలుమార్లు ఎంఈఓకు తెలిపిన ఫలితం లేదని సర్పంచ్ గడ్డం లింగారెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. మన ఊరి మన బడి కార్యక్రమంలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో కెజివీల్స్ ట్రాక్టర్లు బిటి రోడ్లపైన నడపడంతో పూర్తిగా దెబ్బతింటున్నాయని వాటిపై పోలీసులు చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్యేను సర్పంచ్‌లు కోరారు. దీంతో రోడ్లపై కెజివిల్‌స ట్రాక్టర్లు నడపకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పి రవీంధర్‌రెడ్డికి ఫోన్ ద్వారా సూచించారు. తదనంతరం నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటి సారిగా మండల సమావేశానికి వచ్చిన డా.సంజయ్‌ని ఎంపిపి మారు సాయిరెడ్డి శాలువతో సన్మానించి నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాటిపెల్లి రాధశ్రీ, ఎంపిడిఓ భీమేష్‌రెడ్డి, తహసీల్దార్ శేఖర్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఎంపిఓ మహేశ్వం రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

